**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.09.2018.**

**<u>దోపిడీకి పాల్పపడిన కేసులో ఇద్దరి నిందితులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమాన</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.168/2017 సెక్షన్ 392 ఐ.పి.సి.** కేసులో నిందితులైన విజయవాడ, మల్లికార్జున పేటకు చెందిన 1) వేల్‌పూరి వంశీ(21), 2) గుఱ్ఱం నరేంద్ర(20)లపై ది.28.09.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, సంపర తాతబ్బాయి కళ్యాణమండపంలో అన్నదానం చేయుటకు ది.04.06.2017వ తేది రాత్రి 2 గంటల సమయంలో వంటపనులు చేసుకుంటుండగా పై నిందితులిద్దరు కళ్యాణపండపంలోకి వెళ్ళి బెదిరించి వారి దగ్గర ఉన్నటువంటి నగదు సెల్‌పోన్‌ను దౌర్జన్యంగా లాక్కుని పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితుడు సమ్మంగి దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ మోహన్ కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీస్‌వారికి పంపగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాద్ కుమార్ గారు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, మల్లికార్జున పేటకు చెందిన 1)వేల్‌పూరి వంశీ(21), 2) గుఱ్ఱం నరేంద్ర(20)లను ది.07.06.2017అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) వేల్‌పూరి వంశీ(21), 2) గుఱ్ఱం నరేంద్ర(20)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ బి.భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.28.09.2018న నిందితులకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవేణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 13 మంది సాక్షులను విచారించడం జరిగింది.

-- xx --